# ప్రభుత్వ సంస్థలను పరిరక్షించుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న జీ నాగయ్య

- మనుధర్మాన్ని అమలు చేయాలని చూస్తున్న బీజేపీ
- వ్యవసాయ, కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాగయ్య

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 20 : దేశంలో ప్రభుత్వరంగ సంస్థలను పరిరక్షించుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జీ నాగయ్య అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలోని దళిత సమ్మిట్ రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 75 ఏండ్లు గడిచినా ఇంత వరకు దళితులు, గిరిజనులు అభివృద్ధి చెందలేదన్నారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాజ్యాంగ హక్కులు, ప్రజాస్వామ్య విలువలను లేకుండా చేస్తున్నదన్నారు. దేశంలో మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేయాలని చూస్తుందన్నారు. అణగారిన వర్గాలు ఐక్యంగా ఉండి తమ హక్కులను కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో దుడ్డెల రామ్మూర్తి, వంకాయలపాటి చిరంజీవి, గునిగంటి రాజన్న, మహేశ్, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.



వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ వసుంధరాదేవి

## ఆయుర్వేదాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**వైద్యురాలు వసుంధరాదేవి**

కురవి, అక్టోబర్ 20 : ఆయుర్వేదాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయుర్వేదిక్ మండల వైద్యాధికారి వసుంధరాదేవి అన్నారు. మండల కేంద్రంలోని ఆరోగ్య ఉప కేంద్రంలో శుక్రవారం ఆయుర్వేదిక్ వైద్య శిబిరం నిర్వహించారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నవారిని పరీక్షించి మందులను అందచేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పురాతన కాలం నుంచి ఆయుర్వేదం మనుగడలో ఉందన్నారు. ఆధునిక వైద్యానికి అంతుచిక్కని వ్యాధులు కూడా ఆయుర్వేదంలో చికిత్స లభిస్తుందన్నారు. దీర్ఘకాలిక వ్యాధులకు సైతం చక్కని పరిష్కారం ఉందన్నారు. ఆధునిక వైద్యం మాదిరిగా వెంటనే ఉపశమనం లేకున్నా...శాశ్వత పరిష్కారం లభిస్తుందని వివరించారు. ముఖ్యంగా కాళ్లనొప్పులతో బాధపడేవారికి పరిష్కారం లభిస్తుందన్నారు. ఆయుర్వేదంలో ఆహార నియమాలు, శుభ్రత మూలమన్నారు. కార్యక్రమంలో ఏఎన్ఎం నసీమా, సిబ్బంది అన్సారీ తదితరులు పాల్గొన్నారు.

## మల్యాల ఉద్యాన కళాశాలలో ప్రవేశాలు

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 20 : టీఎస్ ఎంసెట్-2023 ద్వారా బైపీసీ విభాగంలోని వ్యవసాయ ఉద్యాన వెటర్నరీ డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాలకు నేడు మూడో విడుత కౌన్సెలింగ్ ఉంటుందని మల్యాల జేవీఆర్ ఉద్యాన పరిశోధన స్థానం అధిపతి భాస్కర్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మల్యాల నూతన కళాశాలకు బీఎస్సీ హానర్స్ ప్రథమ సంవత్సరంలో మొత్తం 33 సీట్లు ఉన్నాయని అందులో రెండో విడుత 8 సీట్లు భర్తీ అయ్యాయని పేర్కొన్నారు. మిగత సీట్లను నేటి కౌన్సెలింగ్ ద్వారా భర్తీ చేయనున్నట్లు తెలిపారు.



జంపీరావును సన్మానిస్తున్న ఏఈ శారద, విద్యుత్ సిబ్బంది

## విద్యుత్ ఉద్యోగులకు ఎనలేని గుర్తింపు

**ఏఈ శారద**

కురవి, అక్టోబర్ 20: విద్యుత్ ఉద్యోగులకు సమాజంలో ఎనలేని గుర్తింపు దక్కుతుందని విద్యుత్ ఏఈ శారద అన్నారు. కురవి సర్కిల్‌లో లైన్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్న జంపీరావు ఉద్యోగంలో చేరి 30 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా ఏఈ కార్యాలయంలో ఆయనను సన్మానించారు. 30 సంవత్సరాలు ఎటువంటి రిమార్క్ లేకుండా ప్రజలకు సేవలందించిన జంపీరావును అభినందించారు. ఇప్పుడిప్పుడు ఉద్యోగంలో చేరిన సిబ్బంది అనుభవజ్ఞుల నుంచి సలహాలు తీసుకుని ముందుకు సాగాలని ఏఈ సూచించారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇంజినీర్ రఫియొద్దీన్, లైన్ ఇన్‌స్పెక్టర్ ఈర్యా, లైన్‌మన్ వెంకటేశ్, ఏఎల్ఎం సిద్ధిక్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న తేజస్విని

## సీఎం కేసీఆర్‌తోనే రాష్ట్రం అభివృద్ధి

కేసముద్రం, అక్టోబర్ 20 : సీఎం కేసీఆర్ పాలనలోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతున్నదని ఎమ్మెల్యే శంకర్‌నాయక్ కుమార్తె తేజస్విని అన్నారు. మండలంలోని కోరుకొండపల్లి గ్రామంలో శుక్రవారం జరిగిన బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పలు పథకాలను అనేక రాష్ట్రాలు అమలు చేస్తున్నాయన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ఓలం చంద్రమోహన్, జడ్పీటీసీ రావుల శ్రీనాథ్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నీలం దుర్గేశ్, మండల అధ్యక్షుడు నజీర్ అహ్మద్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు సట్ల వెంకన్న, బీఆర్ఎస్ నాయకులు ఊకంటి యాకూబ్‌రెడ్డి, నాగెల్లి శ్రీనివాస్, హరీశ్ నాయక్, బీ రామ్మోహన్‌రెడ్డి, పనికర యాకమల్లు, పనికర కొంరయ్య, శ్రీరాంరెడ్డి పాల్గొన్నారు.

# సరస్వతీదేవి అలంకరణలో దుర్గామాత

మహబూబాబాద్, అక్టోబర్ 20 : గాంధీపురంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి మండపంలో శరన్నవరాత్రుల సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. శుక్రవారం దుర్గాదేవి భక్తులకు సరస్వతీదేవి రూపంలో దర్శనిమిచ్చారు. మహబూబాబాద్ పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీకి చెందిన బీఆర్ఎస్ నాయకుడు కొండపల్లి కరుణాకర్‌రెడ్డి-శ్రీలత దంపతులు చిన్నారులకు పలకలు, బలపాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటరత్నమ్మ, హరిత, హేమలత, కౌన్సిలర్ ఉమ, రాధిక, కోటేశ్వరి, మమత, ఉమ, రజిత, మానస, రవళి పాల్గొన్నారు.

**కేసముద్రంలో..**

కేసముద్రం : ఆర్యవైశ్య భవనంలో వాసవీమిత్ర మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత వద్ద విద్యార్థులు పూజలు చేశారు. సాయిబాబా దేవాలయంలో అన్నదానం చేశారు. కల్వల ఆంజనేయస్వామి దేవాలయంలో కుంకుమపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాసవీమిత్ర మండలి అధ్యక్షుడు చిలంచర్ల సతీశ్, భక్తులు తేరాల వీరభద్రం, ఓమ సంతోష్, ఓలం ప్రభుకిరణ్, శ్రీరాం చంద్రన్‌కుమార్, మాలె రవి, శ్రీరాం కిరణ్, లెంకలపల్లి సంతోష్, బోనగిరి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

**కురవిలో..**

కురవి : కురవి, సీరోలు మండలాల వ్యాప్తంగా దేవీ శరన్నవరాత్రులు కొనసాగుతున్నాయి. శుక్రవారం సరస్వతీ అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. మండపాల్లో నిర్వాహకులు అమ్మవారి వద్ద పుస్తకాలు, పెన్నులు పెట్టి పూజలు నిర్వహించి, చిన్నారులకు పంపిణీ చేశారు.



కేసముద్రం : సరస్వతి పూజలో పాల్గొన్న విద్యార్థులు



రైతులకు లేగదూడలు అందిస్తున్న మహేశ్ అగర్వాల్


## లేగదూడల పంపిణీ

ఇనుగుర్తి, అక్టోబర్ 20 : మహాలక్ష్మి గోశాల ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని లాలుతండా గ్రామ పంచాయతీలో 10 మంది రైతులకు ఆ సంస్థ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు మహేశ్ అగర్వాల్ ఉచితంగా లేగ దూడలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు గోవులను పెంచడం వల్ల వాటి నుంచి ఎరువుతో సేంద్రియ పద్ధతిలో పంటలు పండించి అధిక దిగుబడి పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నరేందర్, గోశాల ప్రతినిధులు తిరుపతిరెడ్డి, రమేశ్, రైతులు ఉన్నారు.

# ప్రజాసేవే లక్ష్యం

- మీ ఇంటి ఆడబిడ్డగా.. ఆశీర్వదించండి
- బీఆర్ఎస్‌కు ప్రజలు బ్రహ్మారథం పడుతున్నారు
- కాంగ్రెస్ మ్యానిఫెస్టో పచ్చి బూటకం
- ములుగు బీఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి
- గోవిందరావుపేట, తాడ్వాయి మండల కేంద్రాల్లో బూత్ స్థాయి సమావేశాలు

గోవిందరావుపేట/ తాడ్వాయి/ ములుగు రూరల్, అక్టోబర్ 20 : నియోజకవర్గ ప్రజలకు సేవ చేయడమే తన లక్ష్యమని ములుగు బీఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి అన్నారు. శుక్రవారం ఆమె గోవిందరావుపేట, తాడ్వాయి మండల కేంద్రాల్లో బూత్ స్థాయి కార్యకర్తల అవగాహన సమావేశం, ములుగు మండలంలోని పలు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. వేర్వేరుగా జరిగిన ఈ కార్యక్రమాల్లో నాగజ్యోతి మాట్లాడారు. ప్రతి కార్యకర్తను తోబుట్టువుగా చూసుకోవడమే తన ఆకాంక్ష అని, మారుమూల గ్రామంలో పుట్టిన తనను గుర్తించి సర్పంచ్ స్థాయి నుంచి జడ్పీ చైర్‌పర్సన్ స్థాయికి పంపారని, ఇప్పుడు ఎమ్మెల్యేగా గెలిపించి అసెంబ్లీకి పంపాలని కోరారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజా సంక్షేమం కోసం అడగకుండానే ములుగును జిల్లా చేయడం, మల్లంపల్లిని మండలంగా, ఏటూరు నాగారాన్ని రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయడంతో పాటు ములుగులో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలతో ప్రజలను మోసం చేయాలని చూస్తున్నదని, అభివృద్ధి ప్రదాత సీఎం కేసీఆర్‌ను మూడో సారి గెలిపించుకొని రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేసుకోవాలని ప్రజలను కోరారు. గతంలో ములుగు ప్రజలు ప్రతి ఒక్కరిని తమ భుజస్కంధాలపై మోసి ఎమ్మెల్యేగా గెలిపించి అసెంబ్లీకి పంపారని తనను కూడా భారీ మెజార్టీతో గెలిపిస్తే సీఎం కేసీఆర్ అండదండలతో నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని నాగజ్యోతి తెలిపారు. ప్రతిపక్ష పార్టీల నాయకులు బీఆర్ఎస్ మ్యానిఫెస్టోపై దుష్ప్రచారం చేస్తూ ప్రజలను ఆమోమయానికి గురి చేస్తున్నారని, కార్యకర్తలు సమష్టిగా గ్రామాల్లో ప్రజలకు వివరించాలన్నారు. గత ఎమ్మెల్యే గెలిచి స్వలాభం కోసం కాంట్రాక్ట్‌లు చేస్తూ కోట్లాది రూపాయలు దండుకున్నారని, నియోజకవర్గ అభివృద్ధిని గాలికొదిలేశారని ఆరోపించారు. మండల ఇన్‌చార్జి సాంబారి సమ్మారావు మాట్లాడుతూ తల్లిదండ్రులను కోల్పోయి అనాథగా ఉన్న నాగజ్యోతిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. అనంతరం చల్వాయి గ్రామ కమిటీ అధ్యక్షుడు నాగు పూర్ణ చందర్‌రావు ఆధ్వర్యంలో పలువురు యువకులు బీఆర్ఎస్‌లో చేరగా నాగజ్యోతి, సమ్మారావులు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సమావేశంలో ములుగు గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సూరపనేని సాయికుమార్, ఎంపీపీ సూడి శ్రీనివాస్ రెడ్డి, రైతుబంధు మండల కన్వీనర్ మధుసూదన్ రెడ్డి, నాయకులు సురేందర్, దేవానాయక్, తాడ్వాయి మండల అధ్యక్షుడు మల్లయ్య, ఎంపీపీ వాణిశ్రీ, ఏటూర్‌నాగారం ఆత్మ చైర్మన్ దుర్గం రమణయ్య, గ్రామ కమిటీ అధ్యక్షుడు సాంబయ్య, జీసీసీ డైరెక్టర్ పురుషోత్తం, నాయకులు యాదిరెడ్డి, ఇంద్రారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మనోజ్‌రెడ్డి, శివయ్య, సమ్మిరెడ్డి, నర్సయ్య, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



తాడ్వాయి : సమావేశంలో మాట్లాడుతున్న అభ్యర్థి నాగజ్యోతి, పక్కన మండల ఇన్‌చార్జి సమ్మారావు